జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :229 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 29 మే 2026

ప్రజా పక్షం వహించిన గొప్ప నేత ఎన్టీఆర్

2లో..

ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా..

రైతుకు నేస్తం

ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి

యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు

మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్

అమరావతి: మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండోరోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు.

ఎట్టకేలకు సిద్ధరామయ్య రాజీనామా

గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత

అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన

జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి

బెంగళూరు: కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్ధరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం.

2లో..

హార్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత!

ఇరాన్‌పై అమెరికా బాంబుల వర్షం!

2లో..

మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, బూతునాడు

టీడీపీని చెప్పుల పార్టీ, వెన్నుపోటు పార్టీ, దొంగల పార్టీ

తల్లి, చెల్లి, గొడ్డలి అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

తెలుగుదేశంపై మాజీమంత్రి రోజా ఘాటు విమర్శలు

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు

నైపుణ్యాలతో యువత సిద్ధంగా ఉండండి

ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

2లో..

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

మాస్కో: ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. హర్మూజ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోందని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేపట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్నికలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. “ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, కానీ ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదన్నారు. “ఇప్పటివరకు మేము సంతృప్తిగా లేం. కానీ చివరికి అవుతాం” అని ఆయన వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం అంతర్జాతీయ జలమార్గమని, దీనిని ఏ దేశం నియంత్రించలేదని అన్నారు. “హర్మూజ్ అందరికీ తెరిచి ఉంటుంది. మేము పర్యవేక్షిస్తాం కానీ దానిపై ఎవరికీ పూర్తి నియంత్రణ ఉండదు” అని తెలిపారు. ఇదే అంశం ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో భాగమని వెల్లడించారు. అంతేకాదు ఒమన్‌కు కూడా ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ చర్చల్లో ఒమన్ జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. “ప్రపంచంలోని మిగతా దేశాల్లాగే ఒమన్ కూడా ప్రవర్తించాలి. లేకపోతే మేం చర్యలు తీసుకోవాల్సి వస్తుంది” అని ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉంటే, ఇరాన్ ప్రభుత్వ మీడియా ఓ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక అవగాహన ఒప్పందం కుదిరిందని, యుద్ధ పరిస్థితులను తగ్గించే దిశగా రెండు దేశాలు ముందడుగు వేసాయని పేర్కొంది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, గల్ఫ్ ప్రాంతం నుంచి సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని కథనంలో పేర్కొన్నారు. అలాగే హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు 30 రోజుల్లో సాధారణ స్థితికి చేరుకుంటాయని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకల పర్యవేక్షణను ఇరాన్, ఒమన్ సమన్వయంతో నిర్వహిస్తాయని కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను అమెరికా వైట్ హౌస్ పూర్తిగా ఖండించింది. “ఇరాన్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా ప్రచారం చేస్తున్న కథనాలు పూర్తిగా అబద్ధాలు. వారు విడుదల చేశామంటున్న అవగాహన ఒప్పందం పూర్తిగా కల్పితం అని వైట్ హౌస్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇరాన్ మీడియా కథనాలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేసింది. మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ అంశంపై స్పందించారు. అమెరికా ఇప్పటికీ దౌత్య మార్గానికే ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. “దౌత్య చర్చలే ఎప్పుడూ మొదటి ఎంపిక. ఒప్పందం కుదిరే అవకాశం ఉంటే మేము సిద్ధంగా ఉన్నాం” అని అన్నారు. ఇటీవల కొన్ని చర్చల్లో పురోగతి కనిపించిందని, రాబోయే గంటలు, రోజుల్లో పరిస్థితి మరింత స్పష్టమవుతుందని తెలిపారు. అయితే చర్చలు విఫలమైతే అమెరికాకు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయని రూబియో హెచ్చరించారు. అమెరికా భద్రతా ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అయినప్పటికీ యుద్ధం కంటే చర్చల ద్వారానే పరిష్కారం కోరుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలక మార్గంగా ఉంది. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచ దేశాలకు వెళ్లే భారీ స్థాయి ముడి చమురు, సహజ వాయువు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగితే అంతర్జాతీయ చమురు ధరలపై తక్షణ ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్, అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత అస్థిరతకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు చర్చలు, మరోవైపు సైనిక హెచ్చరికలు కొనసాగుతుండటంతో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

హైదరాబాద్: హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు. కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్ , బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలు వురు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు.

హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత!

ఇరాన్‌పై అమెరికా బాంబుల వర్షం!

న్యూఢిల్లీ: ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ వంటి హోర్ముజ్ జలసంధి మరోసారి రణక్షేత్రంగా మారింది. ఇరాన్ సైనిక చర్యలను అడ్డుకునేందుకు మెరుపు దాడులు నిర్వహించింది అమెరికా. బుధవారం అర్ధరాత్రి అత్యంత కీలకమైన స్థావరాలపై డ్రోన్లతో విరుచుకుపడింది. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం సమీపంలో ని ఇరాన్ నియంత్రణ కేంద్రమే లక్ష్యంగా జరిగిన ఈ దాడులు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితిని మరింత పెంచుతూ అమెరికా సైన్యం ఇరాన్ భూభాగంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేసింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ ప్రయోగించిన నాలుగు వన్‌వే అటాక్ డ్రోన్లను అమెరికా సెంట్రల్ కమాండ్ దళాలు గాలిలోనే అడ్డుకుని ధ్వంసం చేశాయి. దీనికి కొనసాగింపుగా, ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నౌకాశ్రయ నగరం సమీపంలో ఉన్న ఒక గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై అమెరికా క్షిపణి దాడులు చేసింది. ఈ దాడుల వల్ల ఐదో డ్రోన్ ప్రయోగాన్ని అమెరికా అడ్డుకోగలిగింది. ఈ దాడులు కేవలం ఆత్మరక్షణ కోసం చేసినవని అమరికా స్పష్టం చేసింది. అమెరికా అధికారుల కథనం ప్రకారం బంద్ అబ్బాస్ సమీపంలోని ఆ కేంద్రం నుంచి అమెరికా నౌకలపై మరిన్ని డ్రోన్లను ప్రయోగించేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది. ఆ ప్రాంతంలో ప్రయాణించే వాణిజ్య నౌకలకు, అమెరికా సైనిక బలగాలకు ఈ కేంద్రం వల్ల తీవ్రమైన ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో ముందస్తు జాగ్రత్తగా ఈ డిఫెన్సివ్ స్ట్రైక్స్ నిర్వహించినట్టు వైట్ హౌస్ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో బందర్ అబ్బాస్ ప్రాంతంలో భారీ పేలుళ్లు జరిగాయి. అమెరికా క్షిపణులు ఇరాన్ సైనిక మౌలికసదుపాయాలను తాకగానే ప్రాంతంలోని ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. కనీసం మూడు భారీ పేలుళ్లు జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్ పూర్తి చేసిందని, దీని వల్ల డ్రోన్ల ముప్పు తొలగిపోయిందని ప్రకటించాయి. ఈ దాడులు జరుగుతున్న టైంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ ఫ్రీఫాల్లో ఉందని, అక్కడ ద్రవ్యోల్బణం 250 శాతానికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత బలహీన స్థితిలో ఉందని, వారు శాంతి చర్చల కోసం తహతహలాడుతున్నారని ట్రంప్ అభిప్రాయపడ్డారు. చర్చల పేరుతో ఇరాన్ చేస్తున్న ప్రచారాన్ని ట్రంప్ ఖండించారు. హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను నియంత్రించేదుకు ఒమన్, ఇరాన్ మధ్య ఒప్పంద కుదిరిందన్న వార్తలను వైట్ హౌస్ తోసిపుచ్చింది. అటువంటి మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ఏదీ లేదని, అది కేవలం కల్పితమని స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి ఒక అంతర్జాతీయ జలమార్గమని, దానిపై ఏ ఒక్క దేశం నియంత్రణను అమెరికా అంగీకరించబోదని ట్రంప్ కచ్చితమైన హెచ్చరికలు జారీ చేశారు. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా బాధ్యత వహిస్తుంది. ఇక్కడ చిన్నపాటి ఉద్రిక్తత తలెత్తినా అది అంతర్జాతీయంగా ముడి చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గత మూడు నెలలుగా కొసాగుతున్న ఈ ఘర్షణల వల్ల ఇప్పటికే ఇంధన ధరలు పెరిగాయి. ఈ ఘర్షణలు ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు నిత్యకృత్యమయ్యాయి. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ప్రస్తుతం నామమాత్రంగానే కనిపిస్తోంది.

మరోవైపు ప్రపంచ రాజకీయ చదరంగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈసారి ఒమన్‌ను టార్గెట్ చేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రపంచ చమురు సరఫరాలకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై పట్టుకోసం ఏ దేశమైనా ప్రయత్నిస్తే వారిని ఉఫ్ అని ఊదేస్తామంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ సమాజంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వివాదం కేవలం సముద్ర జలాలకే పరిమితం కాలేదు. పశ్చిమాసియాలో ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదరాలంటే గల్ఫ్ దేశాలు కచ్చితంగా అబ్రహం ఒప్పందాన్ని చేర్చాల్సిందేనంటూ కండిషన్ పెట్టారు. వారు మాకు బాకీ పడి ఉన్నారు అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అమెరికా విదేశాంగ విధానంలో రాబోయే పెను మార్పులకు సంకేతంగా నిలుస్తున్నాయి. మే 28న జరిగిన కేబినెట్ సమావేశంలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధిని ఇరాన్, ఒమన్ కలిసి ఉమ్మడిగా నియంత్రించే ప్రతిపాదన వ్యవస్థ గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన అత్యంత కఠినంగా స్పందించారు. హోర్ముజ్ అనేది అంతర్జాతీయ జలక్షేత్రం. దీనిని ఎవరూ తమ గుప్పిట్లో ఉంచుకోలేరు.

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి (CJI) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పళ్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ: ఎన్‌సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

ప్రజా పక్షం వహించిన గొప్ప నేత ఎన్టీఆర్

అమరావతి: దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు.

కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన ‘రెండు రూపాయలకే కిలో బియ్యం’ పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు. ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ‘అన్న క్యాంటీన్ల’ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు.

డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది

హైదరాబాద్: సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం‘ అని కేటీఆర్ పేర్కొన్నారు.

మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, బూతునాడు

తిరుపతి: తెలుగుదేశం పార్టీ, మహానాడుపై మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు .. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆమె.. టీడీపీ, సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.. టీడీపీ నిర్వహిస్తున్న మహానాడును లక్ష్యంగా చేసుకుని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఒక ‘బోగస్ పార్టీ‘ అంటూ వ్యాఖ్యానించిన రోజా, ఆ పార్టీకి కోటి మంది సభ్యులు ఉన్నారని చెప్పుకుంటున్నప్పటికీ మహానాడును చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఉత్సాహం కనిపించడం లేదన్నారు. మహానాడు అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అందుకే రికార్డ్ డ్యాన్సులు వేసి పార్టీ క్యాడర్‌ను కూర్చోబెడుతున్నారని అంటూ ఎద్దేవా చేశారు. మహానాడును ఉద్దేశించి ‘ఇది మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, భూతునాడు‘ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ హామీల గురించి ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పకుండా తల్లి, చెల్లి, గొడ్డలి అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇక, చంద్రబాబు.. హెరిటేజ్ ఆస్తుల్లో తన తల్లి, చెల్లికి ఎంత ఆస్తులు ఇచ్చారో చెప్పగలరా అని రోజా ప్రశ్నించారు. వాళ్లు ఎక్కడ ఉన్నారో కూడా ప్రజలకు తెలియదు. తల్లికి, చెల్లికి సహాయం చేసినట్టు ఒక్క ఫోటో అయినా చూపించగలరా అని విమర్శించారు. ఈ దేశంలో జగన్ తన చెల్లికి ఇచ్చినంత ఆస్తులు మరెవ్వరూ ఇవ్వలేదని రోజా వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుపై కూడా రోజా స్పందించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వివేకా హత్య జరిగిందని గుర్తుచేస్తూ, అప్పట్లో నిందితులను ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. వివేకా కేసులో నిందితుడైన దస్తగిరికి టీడీపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు. చంద్రబాబు కేసులు వాదించే లాయరే ప్రస్తుతం దస్తగిరికి లాయర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. టీడీపీని చెప్పుల పార్టీ, వెన్నుపోటు పార్టీ, దొంగల పార్టీ అంటూ రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించారని, వెన్నుపోటు పొడిచారని, ఆయన పార్టీని దొంగతనంగా లాక్కున్నారని ఆరోపించారు.

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు



అమరావతి: యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహానాడు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో “జెన్-జీ” యువతతో ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం టెక్నాలజీ, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధన వనరుల వంటి రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు, వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయని, తద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) నిర్మితమవుతుందని అన్నారు. “రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి” అని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తెచ్చి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందిస్తామన్నారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు సమాచారం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. డీఎస్సీ విషయంలో ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి లక్షలాది మంది యువతను ఆందోళనకు గురిచేశారని విమర్శించారు. “మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను సరిచూసుకోవాలి,” అని ఆయన యువతకు హితవు పలికారు. కష్టపడటం ఒక్కటే విజయానికి మార్గమని, దానికి దగ్గరి దారులు ఉండవని లోకేష్ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

కరీంనగర్‌లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు 48 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

తనిఖీలను స్వయంగా పరిశీలించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ముమ్మర నాఖాబంది, వాహనాల తనిఖీలు నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన ఈ తనిఖీలను పోలీస్ కమిషనర్ సీపీ
గౌష్ ఆలం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల వివరాలు:మొత్తం తనిఖీ చేసిన వాహనాలు: 1,479డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు: 48 మందిపై కేసులు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు: నంబర్ ప్లేట్ సరిగ్గా లేని 60 వాహనాలను గుర్తించారు. చలానాలు: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను 115 చలానాలు విధించారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, తనిఖీలకు నగర ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం కోరారు.

రెండేళ్లుగా గుర్తింపు లేకున్నా కార్యకర్తల ఉత్సాహంతో మహానాడు

ఉరుకుంద దేవస్థానం మాజీ చైర్మన్ చెన్న బసప్ప

కౌతాళం ఉదయం న్యూస్ ::

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చే రెండేళ్ల అవుతున్న మంత్రాలయం నియోజవర్గంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు లేకున్నా మహానాడు కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్త సంక్షేమానికి పార్టీ అభివృద్ధికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తిక్క రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు , ఉరుకుంద దేవస్థానం మాజీ చైర్మన్ చెన్న బసప్ప స్పష్టం చేశారు. గురువారం మహానాడు రెండవ రోజు కార్యక్రమం అత్యంత వైభవంగా కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో చెన్న బసప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నటసార్వభౌముడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు . పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు తెలుగు మహిళల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మంత్రాలయం నియోజవర్గంలో ప్రధానంగా కౌతాల మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అలాగే గత ఐదు సంవత్సరాల వైకాపా ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు పడి పార్టీ అండగా ఉండి పనిచేసిన కార్యకర్తలకు గత రెండు సంవత్సరాలుగా టిడిపి పార్టీ అధికారంలో ఉన్నా కూడా ఎలాంటి గుర్తింపు లేకున్నా కార్యకర్తలు మాత్రం గతంలో మాదిరిగానే ఎంతో ఉత్సాహంతో పార్టీ కోసం పని చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆటు పార్టీలోనూ , ఇటు ప్రభుత్వ పరంగా కూడా ఎలాంటి పదవులు లేకున్న కార్యకర్తలు నాయకులు మండలంలో పార్టీయే ప్రాణంగా పనిచేస్తున్నారని స్పష్టం చేశారు పార్టీ కార్యకర్తల సంక్షేమం అభివృద్ధి , టిడిపి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తిక్క రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రధానంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో టిడిపి జెండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆదరణ విశేషంగా ఉందని విజయం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరుకుంద దేవస్థానం మాజీ చైర్మన్ శివ మోహన్ రెడ్డి నాయకులు కొట్టేష్ గౌడ్ ,సుబ్రహ్మణ్యం రాజు , రమేష్ గౌడ్ , సుధీర్ రెడ్డి , కౌతాళం సాగునీటి సంఘం చైర్మన్ డింగి రఘురాం, కురుగోడు , రవి మాజీ జెడ్పిటిసి భర్త గోవిందు , వై మంజునాథ్ , సిద్దు, పొంగి నాగ , భీమన్న ,తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో తెలంగాణ సర్కార్ అలర్ట్: సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

కొలిమిగుండ్ల మండలంలో ఘనంగా ఎన్టీఆర్103వ జయంతి వేడుకలు...

కొలిమిగుండ్ల మే 28 ఉదయం న్యూస్

కొలిమిగుండ్ల మండలంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి ఘనంగా నిర్వహించారు. రెండు చోట్ల నిర్వహించిన క్లస్టర్లలో టిడిపి మహానాడు 2026 విజయవంతమైందని టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్. లక్ష్మిరెడ్డి సంయుక్తంగా కలిసి గురువారం నాడు తెలియజేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కొలిమిగుండ్ల రాంకో కళ్యాణమండపం నుండి బృందావన్ కళ్యాణ మండపం వరకు టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహానాడు కార్యక్రమాన్ని తిలకించడానికి రెండు చోట్ల డిజిటల్ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. రెండవ రోజు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు టిడిపి మండల అధ్యక్షుడు మూల రామేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెండు క్లస్టర్లలో మహానాడుకు వచ్చిన నాయకులు కార్యకర్తలకు భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్. లక్ష్మీరెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, వెంకట మల్లారెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, గొంగటి హుసేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, అంబటి ప్రకాశ్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, మూల శివారెడ్డి, సూరి, వెంకటేశ్వర్లు, చౌదయ్య, తోట అమర్నాథరెడ్డి, తోట నాగమల్లారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, బాయికాటి బ్రదర్స్, రఘురామిరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి,పల్లె వెంకటేశ్వర రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, రవి ప్రకాశ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, లోకేపల్లె మధు ప్రసాద్ రెడ్డి, అందే రాము, రవికుమార్, చంద్ర, మందా విజయ్, కమ్మవారిపల్లె వెంకటేశ్వరరావు, కత్తి రామదాసు, పెద్ద వెంతుర్ల చెన్నారెడ్డి, ఎర్రగుడి రాజగోపాల్, నిమ్మకాయల దస్తగిరి, నాగిశెట్టిపల్లె సురేష్ నాయుడు, వేణు యాదవ్, చిన్నపరెడ్డి, లోకనాథరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, భూపాల్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు చొరవ తీసుకోండి

బీసీ కమిషన్ చైర్మన్ సాద్వి నిరంజన్ జ్యోతికి: ఎంపీ ఆర్.కృష్ణయ్య వినతి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేయాలని జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ సాద్వి నిరంజన్ జ్యోతికి బీజేపీ ఎంపీ, జాతీయ బీసీ సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించాలని కోరారు. బీసీ నేతలతో కలిసి ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ సాద్వి నిరంజన్ జ్యోతితో భేటీ అయ్యారు. పారిశ్రామిక పాలసీలలో,కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చ్ఙస బీసీ పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు. తెలుగురాష్ట్రాలు అమలు చేస్తున్న ఫీజురీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలలు దేశమంతా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరగా ఈమేరకు నిరంజన్ జ్యోతి హామీ ఇచ్చారని రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు.

పండుగ వాతావరణం లో రెండో రోజు మహానాడు

డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మహానాడు సక్సెస్

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ నియోజకవర్గం బి.కోడూరు మండలం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన మహానాడు వర్చ్యువల్ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్
మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ి28/05, 2:26 జూఎరి + మీఖ్రవంష్ట్ర్ా ాా:
కాశి నాయన మండల క్లస్టర్లో కర్నాటి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాశినాయన మండలంలో వెంకటరెడ్డి వాళ్ళ నాన్నగారు ప్రజలకు ఎంతో సేవ చేశారని, వెంకటరెడ్డి కుటుంబం కూడా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటూ ముందుకు సాగుతుందన్నారు. టిడిపి పార్టీ పండుగ మహానాడు ను ఇంత ఘనంగా జరుపుకోవడం పట్ల ఆయన స్థానిక నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. మహానాడు కార్యక్రమంతో బద్వేల్ నియోజకవర్గ టిడిపిలో నూతన ఉత్తేజం వచ్చిందని రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గంలో జరిగే అన్ని ఎన్నికల్లో టిడిపిని గెలిపించే దిశగా నాయకులు పనిచేయాలని ఆయన కోరారు. కాశి నాయన మండల క్లస్టర్లో కర్నాటి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాశినాయన మండలంలో వెంకటరెడ్డి వాళ్ళ నాన్న ప్రజలకు ఎంతో సేవ చేశారని, వెంకటరెడ్డి కుటుంబం కూడా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటూ ముందుకు సాగుతుందన్నారు. టిడిపి పార్టీ పండుగ మహానాడు ను ఇంత ఘనంగా జరుపుకోవడం పట్ల ఆయన స్థానిక నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. మహానాడు కార్యక్రమంతో బద్వేల్ నియోజకవర్గ టిడిపిలో నూతన ఉత్తేజం వచ్చిందని
రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గంలో జరిగే అన్ని ఎన్నికల్లో టిడిపిని గెలిపించే దిశగా నాయకులు పనిచేయాలని ఆయన కోరారు.

గ్రామీణ తెలంగాణకు హైస్పీడ్ ఇంటర్నెట్ దిశగా కీలక అడుగు!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

గ్రామీణ తెలంగాణలో నిరంతర హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ ఏబీపీ, అమలుపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర సమాచార, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో వీడియో సమావేశం ద్వారా విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్‌కు సంబంధించి కేంద్రంతో ఒప్పందాన్ని వీలైనంత త్వరగా కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేయడం వంటి అంశాలను ముఖ్యమంత్రి ప్రాధాన్యంగా ప్రస్తావించినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను మరింత బలోపేతం చేయడానికి కేంద్రం పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని రాష్ట్ర ప్రణాళికలను వివరించారు.
మండల కేంద్రాల నుంచి గ్రామ పంచాయతీల వరకు వలయాకార నెట్‌వర్క్ వ్యవస్థలను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేయడంపై స్పష్టమైన విధానం ఉండాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, రాష్ట్రానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి నాణ్యమైన హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టీ-ఫైబర్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ ప్రతి గ్రామ పంచాయతీని వలయాకార నిర్మాణ పద్ధతి ద్వారా అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విధానం వల్ల ఒక మార్గంలో నెట్‌వర్క్ అంతరాయం ఏర్పడినా, ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సేవలు నిరంతరం కొనసాగనున్నాయి. మొదటి దశలో నెట్‌వర్క్ దెబ్బతిన్న ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3,089గ్రామాలకు డిజిటల్ అనుసంధాన పునరుద్ధరణ చేపట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఫైబర్ నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

స్త్రీ శక్తి' నినాదంతో ఘనంగా టీడీపీ మహానాడు

20 తీర్మానాలకు ఆమోదం.. మహిళలకు 33% సీట్లు ఇస్తామని లోకేష్ ప్రకటన

పసుపు జెండాతో కళకళలాడిన ఇందుకూరుపేట టిడిపి పార్టీ కార్యాలయం

దేవీపట్నం మండలం. ఉదయం న్యూస్

మండలంలో క్లస్టర్ల ఇంచార్జ్ ముచ్చు సత్యనారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చంటిబాబు పరిరక్షణలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వార్షిక సదస్సు 'మహానాడు-2026' బుధవారం గురువారం ఇందుకూరుపేట టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మహానాడును లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ల వేదికగా వేలాది మంది. కార్యకర్తలు వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'స్త్రీ శక్తి' థీమ్: ఈ ఏడాది మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు టీడీపీ కట్టుబడి ఉందని, ప్రభుత్వ పథకాలన్నింటిలో మహిళలనే భాగస్వాములను చేస్తున్నామని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మహిళలకు 33% సీట్లు: మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినా, పొందకపోయినా వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ తరఫున 33% సీట్లు మహిళలకే కేటాయిస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించారు. 20 తీర్మానాలు: మహానాడులో చర్చించి ఆమోదించడానికి మొత్తం 20 తీర్మానాలను పొలిట్ బ్యూరో ఖరారు చేసింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు 4, అండమాన్ నికోబార్‌కు 1 తీర్మానం ఉండగా, మరో 4 ఉమ్మడి తీర్మానాలు ఉన్నాయి. చివరిగా దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కీలక రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఈ తీర్మానాలపై 65 మంది వక్తలు 3 నుంచి 5 నిమిషాల పాటు ప్రసంగించనున్నారు. 2029 రోడ్‌మ్యాప్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేసిన
హామీలు,
రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికలకు రోడ్‌మ్యాప్ సిద్ధం చేయడమే ఈ మహానాడు ప్రధాన లక్ష్యమని పార్టీ వర్గాలు తెలిపాయి. 'పసుపు పండుగ': మహానాడును రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. రెండు రోజుల ముందు నుంచే ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగరేయాలని, అన్ని క్లస్టర్ల పరిధిలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తపల్లి అన్నవరం మంద్రు మధుసూదన్ రావు. మర్రి చెట్ల వెంకటేశ్వరరావు. కారం పోసమ్మ. చవళం శివరామకృష్ణ. జొన్నల నాని. తైలం గంగాధర్. కీర్తి గంగరాజు. మల్లేశ్వరరావు. మాగాపు బాబురావు. కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేఎన్ఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 28 :

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, కెఎన్ఆర్ విద్యా సంస్థలు ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ ఎన్టీ రామారావు జన్మదినోత్సవ వేడుకల నందు డైరెక్టర్స్ కోనేటి నరసింహరావు, బాడిస మస్తాన్ రావు పాల్గొన్నారు. కేక్ కటింగ్ అనంతరం వారు మాట్లాడుతూ, తెలుగు తెర వెలుగు, నాయకుడిగా, తెలుగు ప్రజ మీద తనదైన ముద్రవేసిన మహోన్నత మనీషి నందమూరి తారక రామారావు అని అన్నారు. సినిమాలకు, రాజకీయాలకు అతీతమైన విలక్షణమైన వ్యక్తిత్వం, దేశభక్తితో పాటు తెలుగు భాష పట్ల అవ్యాజమైన ప్రేమ కలిగిన వ్యక్తి, తెలుగు వాడినంటూ గర్వంగా చెప్పుకున్న తెలుగు రేడు ఆయన ఎన్టీఆర్ వ్యక్తిత్వం చిరస్మరణీయమైనది అన్నారు. భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనది అన్నారు. జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొండమోడు లోని దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ అనాధ పిల్లల వృద్ధుల అనాధాశ్రమం నందు డిగ్రీ కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బుక్స్ మరియు కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు సాధినేని నరసింహారావు, తెలగపల్లి గోపికృష్ణ, ఆలూరి ప్రసన్నకుమార్, కోనేటి ప్రసన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ చైర్మన్ గరికపాటి శంకర్రావు పాల్గొన్నారు.

వైయస్ అవినాష్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే వైయస్. చిన్న కొండారెడ్డి పై బీటెక్ రవి కుట్ర.

వైయస్ జగన్ స్థాయిని దిగజార్చేందుకే కేఎన్ఆర్ కు మద్యం మరకలు.

వైయస్ జగన్ అంటే భయంతోనే మహానాడులో సైతం జగన్ నామస్మరనే.

కూటమి ప్రభుత్వం, నేతలపై "రెడ్యం ఫైర్".

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తాత వైఎస్ చిన్న కొండారెడ్డి వై ఎస్ కుటుంబంలో పెద్దమనిషి, సమాజంలో గౌరవంగా, కాంట్రాక్టర్ గా ఉండేవారని టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఒకవైపు స్పష్టంగా చెబుతుంటే, అవినాష్ కుటుంబ చరిత్రను దిగజార్చేందుకు టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) వైయస్ చిన్న కొండారెడ్డి ఆర్ అండ్ బి లో నెంబర్ రాళ్ళకు పెయింటింగ్ వేసుకునే వారిని విషం చిమ్మడం, గోబెల్స్ కు మించి ప్రచారం చేయడం సిగ్గుచేటని... అవినాష్ కుటుంబంపై ఎవరెన్ని కారుకూతలు కూసినా వారి కుటుంబ గౌరవం తగ్గదుగాక తగ్గదని దీనిని గమనించి మసులుకోకపోతే ప్రజాక్షేత్రం నుండి దూరం కాక తప్పదని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఫైర్ అయ్యారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో గురువారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి, బీటెక్ రవిలు పరస్పర విరుద్ధంగా మాట్లాడిన మాటలను సెల్ ఫోన్ ద్వారా రెడ్యం విలేకరులకు చూపించి, వినిపించారు. వైయస్ జగన్ ప్రతిష్టను, స్థాయిని దిగజార్చేందుకు జగన్ పి.ఏ కె. నాగేశ్వర్ రెడ్డి (కేఎన్ఆర్) కు మద్యం మరకలు అంటించేందుకు సిట్ ద్వారా విచారించారని అందులో అవాస్తవాలను లీకుల ద్వారా ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్ గా రాయించి కూటమినేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆయన నిశితంగా విమర్శించారు. కేఎన్ఆర్ ఏనాడు అవినీతి మరకలు లేని తెల్ల కాగితం లాంటివాడని ఆయన తేల్చి చెప్పారు. కెఎన్ఆర్ నిజాయితీగా వ్యాపారాలు చేసి సంపాదించడం నేరం అన్నట్లు ఎల్లో మీడియా విషపు రాతలు, విషపు కూతలు ఏమిటని? ఆయన సూటిగా ప్రశ్నించారు. కెఎన్ఆర్ ప్రతిదానికి అకౌంట్స్, ఇన్కమ్ టాక్స్, జీఎస్టీ, టీడీఎస్, ప్రొఫెషనల్ టాక్స్ లు, పీఎఫ్ లు, ఈఎస్ఐలు, తదితర రిపోర్టులు చూపిస్తూ నిజాయితీ,నిబద్ధతగా వ్యవహరిస్తున్నారని ఆయన వివరించారు. కానీ కేఎన్ఆర్ ని అడ్డుపెట్టుకొని ఎల్లో మీడియాలో విషపు రాతలు రాస్తూ వైయస్ జగన్ ప్రతిష్టను, గౌరవాన్ని మంటగలిపేందుకు, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేఎన్ఆర్ కు మద్యం మరకలు అంటించడం, కుట్ర చేయడం సిగ్గుచేటని ఇది వారి నీచ రాజకీయానికి పరాకాష్ట అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఉన్నత విలువలను పాటిస్తూ, ప్రభుత్వపరంగా అమలు కాని హామీలు

ఇవ్వకుండా, చెప్పిన హామీలను 95 శాతం అమలుపరిచారని ఆయన పేర్కొన్నారు. వైయస్ జగన్ వెంట ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తుండడంతో ప్రభుత్వానికి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ తదితరులకు దిక్కుతోచక జగన్ అంటే భయంతో టిడిపి రెండు రోజుల మహానాడులో సైతం జగన్ జపం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వివేకా కేసులో వైఎస్ జగన్ కు ఎలాంటి సంబంధం లేదని సుప్రీంకోర్టు సైతం నిగ్గుతేల్చినా మహానాడులో బాబాయ్ ని గొడ్డలితో చంపింది నిజం కాదా? అని కాలకూట విషయం చిమ్మడం,జగన్ నామస్మరణతో విష, గ్లోబల్స్ ప్రచారం చేయడం ఏమిటని? ఆయన నిలదీశారు. ఇప్పటికైనా వైయస్ జగన్, వైయస్ అవినాష్ లపై కూటమినేతలు,ప్రభుత్వం విష ప్రచారం మానుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

కోలమూరు చెరువును అక్రమంగా లారీలతో మట్టి తొలకలు . గ్రామస్తుల ఆందోళనలి

రియల్ఎస్టేట్ కోసం నీటి వనరుకు ఎసరు. నిద్రమత్తులో ఇరిగేషన్ శాఖ అధికారులు

రాజమహేంద్రవరం రూరల్. ఉదయం న్యూస్

రాజమహేంద్రవరం సమీపంలోని కోలమూరు గ్రామంలోని పురాతన చెరువును కొందరు అక్రమార్కులు రాత్రికి రాత్రే మట్టితో పూడ్చివేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం చెరువును కబ్జా చేసేందుకు గుట్టుచప్పుడు కాకుండా టిప్పర్లతో మట్టి డంప్ చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

చెరువు ప్రాముఖ్యత:

కోలమూరులో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు గ్రామంలోని వందల కుటుంబాలకు సాగునీటి అవసరాలు తీరుస్తోంది. పశువులకు, పక్షులకు కూడా ఇదే ప్రధాన నీటి వనరు. వేసవిలో భూగర్భ జలాలు పెరగడానికి ఈ చెరువే ఆధారం.

రాత్రి వేళల్లో దందా:

గత వారం రోజులుగా రాత్రి పగలు 10 గంటల తర్వాత జేసీబీలు, టిప్పర్లతో మట్టి తోలుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికే చెరువులో 30% మేర మట్టితో నింపేశారని, ఇలాగే వదిలేస్తే పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామస్తుల ఫిర్యాదు:

అధికారుల నిర్లక్ష్యం:

ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు రాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీని వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చట్టం ఏం చెబుతోంది:

ఆంధ్రప్రదేశ్ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్ (వోల్టా) ప్రకారం చెరువులు, కుంటలను పూడ్చడం నేరం. వాటిని ఆక్రమిస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ.5 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) కూడా నీటి వనరుల పరిరక్షణపై కఠిన ఆదేశాలు జారీ చేసింది.

డిమాండ్:

జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని చెరువు ఆక్రమణను అడ్డుకోవాలని, మట్టిని తొలగించి చెరువును పునరుద్ధరించాలని కోలమూరు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కోలమూరు చెరువు ఆక్రమణ - ఫాస్ట్ ఫ్యాక్ట్స్

ప్రాంతం: కోలమూరు, రాజమహేంద్రవరం రూరల్
- విస్తీర్ణం: సుమారు 5 ఎకరాలు
- సమస్య: రాత్రి వేళల్లో జేసీబీ, టిప్పర్లతో మట్టి డంప్
- అనుమానం: రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జా
- ప్రమాదం: సాగునీరు, భూగర్భ జలాలకు ముప్పు
- స్టేటస్: తహసీల్దార్‌కు ఫిర్యాదు, అధికారుల స్పందన కోసం ఎదురుచూపు

ఫోటో క్యాప్షన్:లి "కోలమూరు చెరువులో అక్రమంగా మట్టి డంప్ చేస్తున్న దృశ్యం. చెరువు గట్టు కనిపించకుండా పోతోంది"

ఉమ్మడి రాష్ట్రాల తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక అన్న "నందమూరి తారక రామారావు" జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్

మే 28 : గురువారం రోజు మహానాడు రెండవ రోజు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకల ఉత్సవాలను ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం , పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా అన్నగారి చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం దామెర సత్యం మాట్లాడుతూ...తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే ఎన్ టి ఆర్ , స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు దేశంలోనే బలమైన సంస్థాగత నిర్మాణం కలిగిన పార్టీ గా నిలిచింది అన్నారు. పార్టీ కేవలం భావోద్వేగానికే పరిమితం కాకుండా పేద ప్రజలకు 2 రూ పాయలకు కిలో బియ్యం,పేదలకు ఇళ్లు, సగం ధరకే జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సగం వాటా, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మాండలిక వ్యవస్థ ఏర్పాటు తో పాటు అనేకమైన సంక్షేమ , అభివృద్ధి పథకాలను రూపొందించి అమలు పరిచిన ఘనత అన్న నందమూరి తారక రామారావు గారికే దక్కింది అన్నారు. "సమాజమే దేవాలయం ప్రజలే దేవుల్లు" అనే నినాదంతో సామాన్యుల గుండెల్లో నిలిచారు అన్న ఎన్ టి ఆర్ . తెలుగు ప్రజల ఆస్తిగా, తెలుగు ప్రజల గౌరవ ప్రతీక గా ఆయన మన తెలుగు ప్రజలకు స్ఫూర్తి దాయకం అన్నారు.నేడు రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ హాస్టల్ లను పరిచయం చేసి మండలానికి జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల,రోడ్లు, వాటర్ ట్యాంక్ లు, అంగన్వాడీ భవనాలు లాంటి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది.అలాగే అనంతరం విజనరీ లీడర్, ప్రియతమ నాయకుడు "నారా చంద్రబాబు నాయుడు" రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నడిపిస్తూ, నారా లోకేష్ టెక్నాలజీ రంగాన్ని పటిష్ట పరచడం,తెలుగు జాతి గుండెల్లో ఎప్పటికీ చెరిగిపోనీ ముద్ర వేశారని అన్నారు తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి నాయకుడు , కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన సేవలను , సంక్షేమ పథకాలను, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతం పైన అందరూ కూడా బలంగా కృషి చేయాలని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మన లోకేష్ బాబు గారి వినూత్న ఆలోచనలతో పార్టీ మరింత ముందుకు తీసుక వెళ్లాలని , సూర్య చంద్రులు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఆయన అన్నారు

ఈ కార్యక్రమం లో దామెర సత్యం తో పాటు పార్లమెంటు ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎర్రోజు కిషన్ , మండల పార్టీ కన్వీనర్ గజభీమ్కర్ ఎల్లోజి , సీనియర్ నాయకులు కేతిరెడ్డి మల్లారెడ్డి, దొమ్మాటి లక్ష్మణ్ గౌడ్ , ఏమ్.డి.ఇస్మైల్, జి.వెంకటయ్య , మిద్దె మైసయ్య, దుర్గెట్టి బాలయ్య తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు

పోలవరం జిల్లా రంపచోడవరం మండలం

ఎర్రం పాలెం గ్రామంలో నాణ్యత లేకుండా సిసి రోడ్
పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ కు ఫిర్యాదు ఇచ్చిన ఫలితం శూన్యం

రంపచోడవరం మండలం. ఉదయం న్యూస్

ఎర్రంపాలెం గ్రామంలో రూ.3 లక్షల సీసీ రోడ్డు నాసిరకం.. వేసిన నెలకే గోతులమయం నాణ్యత పాటించలేదని గ్రామస్తుల ఆరోపణ.. రంపచోడవరం మండలం. ఉదయం న్యూస్ రంపచోడవరం మండలం ఎర్రంపాలెం రామాలయానికి వెళ్లే రహదారి గ్రామంలో రూ.3 లక్షల వ్యయంతో ఇటీవల వేసిన సీసీ రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో నెల రోజులు తిరగకముందే గోతులుగా మారింది. సిమెంట్ కాంక్రీట్ ఊడిపోయి కంకర తేలుతుండటంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వివరాలు:

ఎర్రం పాలెం గ్రామంలో ప్రధాన వీధిలో గ్రామ పంచాయతీ నిధులు రూ.3 లక్షలతో సీసీ రోడ్డును గత నెలలో నిర్మించారు. అయితే కాంట్రాక్టర్ నిబంధనల ప్రకారం పనులు చేయకపోవడంతో రోడ్డు వేసిన కొద్ది రోజులకే పగుళ్లు తేలి, గుంతలు పడ్డాయి. వర్షానికి కాంక్రీట్ కొట్టుకుపోయి ఇనుప చువ్వలు కూడా బయటపడుతున్నాయని స్థానికులు తెలిపారు.

గ్రామస్తుల ఆవేదన:

"సిమెంట్, ఇసుక, కంకర నిష్పత్తి సరిగ్గా పాటించలేదు. క్యూరింగ్ కూడా చేయకుండా మామూలుగా వదిలేశారు. రోడ్డు మందం కూడా తక్కువగా వేశారు. చేతితో గోకితేనే కాంక్రీట్ ఊడి వస్తోంది. రూ.3 లక్షల ప్రజాధనం వృధా అయింది" అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం రోడ్డు వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు నడవడానికి కూడా భయపడుతున్నారని వాపోయారు.

అధికారి స్పందన:

దీనిపై పంచాయతీరాజ్ ణజు కి ఫిర్యాదు చేసిన ఇంతవరకు స్పందించలేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి బిల్లలు రికవరీ చేయించాలని పరువురు కోరుతున్నారు

పిడుగురాళ్ల మహానాడులో ఎన్టీఆర్ కు ఘన నివాళులు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 28 :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతి (2026) మహానాడు రెండవ రోజు సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (09 వ క్లస్టర్) నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, యువనాయకులు యరపతినేని నిఖిల్ పూలమాలలు వేసి "పేదల పెన్నిధి, సంక్షేమ సారథి అయిన మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా పిడుగురాళ్ల పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అదేవిధంగా పిడుగురాళ్ల ఐలాండ్ సెంటర్లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో ప్రతిష్టాత్మకంగా రెండు రోజులపాటు నిర్వహిస్తున్న రెండో రోజు మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకూ ఇదే చొరవతో పని చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి,ఉదయం న్యూస్

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకూ అధికారులు ఇదే చొరవతో పని చేస్తూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ,తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం, అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి అపరల్ పార్క్ కు హమాలీలను తరలించడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ,తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వారీగా ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ పై ఆరా తీసి, ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తయ్యేవరకు అధికారులు ఇదే చొరవతో పని చేయాలని, రాబోయే వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

కమిషనర్ చేనేత జౌళి శాఖ తెలంగాణ ప్రభుత్వం..మేనేజింగ్ డైరెక్టర్ టెస్కో

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ పక్షాన విజ్ఞప్తి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

రాష్ట్రం లో ఉన్న ప్రాథమిక చేనేత సహకార సంఘాల లో ఉత్పత్తి అవుతున్న వస్త్రాలకు ఈ సంవత్సరం జనవరి నెల నుండి ప్రోక్యుర్మెంట్ లేక సంఘాలలో వస్త్ర నిల్వలు పేరుకుపోతున్నాయి.

డిసెంబర్ నెల వరకు రావలసిన బకాయలు చాలా సంఘాలకు ఇంకా చెల్లించలేదు.ఆర్ డి-2 అకౌంటు రూపాయలు సంవత్సరం నుండి బ్యాంకులలో జమ చేయలేదు,నూలు సబ్సిడీ రూపాయలు నేత కార్మికుల ఖాతాలలో నేటికీ జమ చేయలేదు. టిసి పాలిస్టర్ స్కూల్ యూనిఫాం క్లాత్ బిల్లులు ఇప్పటికీ పెండింగ్ లో ఉన్నవిచేనేత సహకార సంఘాలకు మాతృ సంస్థ టీఎస్ సిఓ సంఘాల వద్ద ఉత్పత్తి అయ్యే వస్త్రాలు వెంట వెంటనే ఖరీదులు చేసి డబ్బులు చెల్లించాలి..

సంఘాలకు ప్రైవేట్ మార్కెటింగ్ సౌకర్యం లేదు ప్రభుత్వ రంగ సంస్థల మీద ఆధారపడి సంఘాలు చేనేత కార్మికులకు పని కల్పించాలిఈ విధమైన వ్యవస్థ ఉంటే చేనేత కార్మికుల సంక్షేమం ఎలా బాగుపడుతుంది.రైతుల నుంచి ధాన్యం ఏ విధంగాకొనుగోలు చేస్తున్నారో,అదే విధంగా ఉత్పత్తి అయ్యే ప్రతి చేనేత వస్త్రాన్ని క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో ఖరీదు చేయాలని కోరుతూ..ఇక రాష్ట్రం లో చేనేత సహకార సంఘాల ఎన్నికలు లేక పర్సన్ ఇన్చార్జి పాలనలో సంఘాలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయి.

టిఎస్ సిఓ పాలక మండలి లేక షో రూమ్స్ లేక ఉత్పత్తి అయ్యే వస్త్రాలకు సరియైన మార్కెటింగ్ సౌకర్యం లేక అల్లాడుతున్న చేనేత కార్మికుల దుస్థితి పై ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, తగు విధంగా చేనేత సంఘాలను నిర్మాణాత్మక రీతిలో బలోపేతం చేయాలని మా రాష్ట్ర కమిటీ పక్షాన కోరుతూ ఉన్నాను. తెలంగాణ చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు మోహన్.

బ్రహ్మంగారిమఠం మండల చరిత్రలో ఇది ఓ సువర్ణ అక్షరం లిఖించుకునే రోజు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు సోమవారం నాడు నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నేటి నుండి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ తెలిపారు గురువారం నాడు ఎంపికైన ఉద్యోగులకు బ్రహ్మంగారిమఠం నుండి ఉచిత బస్సులు ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ మా శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మా కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డి ఎల్ రవీంద్ర రెడ్డి గారు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి గారికి ఈ కళాశాల సభ్యులు ఎస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి గారి సహాయ సహకారాలతో కడపలోని ప్రముఖ కంపెనీ ఆయన ఛానల్ పే వారిని సంప్రదించి మా కళాశాలలో జాబ్ మేళా నిర్వహించి మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని నేటి నుండి వారికి ఉద్యోగం లో నియామక పత్రాలను అందించి నియమిస్తున్నామని అందుకుగాను ఇక్కడి ప్రాంతం వారికి ప్రతిరోజు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత భోజన సౌకర్యం వైద్య సౌకర్యం కల్పించి ఆకర్షణీయమైన జీతభత్యాలతో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని వారు చేశారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారుద

మండలంలో మొట్ట మొదటిసారి నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ ఉద్యోగ జాబ్ మేళా ద్వారా 109 గాను 89 మందినీ ఎంపిక రానున్న రోజుల్లో మరికొన్ని కంపెనీల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తా అంటున్న ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ నిరుద్యోగులకు ఇదొక సువర్ణ అవకాశం

పసుపు జెండా రెపరెపలు

ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు.
విజయవంతంగా ముగిసిన రెండు రోజుల మహానాడు కార్యక్రమం.

తుగ్గలి:ఉదయం న్యూస్:

రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులపాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమం స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలతో విజయవంతంగా తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా ముగిసాయి.రెండవ రోజు మహానాడు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించి మహానాడు కార్యక్రమాన్ని గురువారం రోజున ప్రారంభించారు.ఉప్పర్లపల్లె గ్రామ సమీపంలోని బోడబండ పుణ్యక్షేత్రం నందు,రాంపల్లి కాశిరెడ్డి నాయన కల్యాణ మండపం నందు నిర్వహించిన వర్చువల్ మహానాడు రెండవ రోజు కార్యక్రమానికి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.విజన్ 2047 దిశగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేస్తుందని,పలు తీర్మానాలతో భావితరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పసుపు బాటను వేస్తున్నారని టిడిపి నాయకులు తెలియజేశారు.మోడీ ఇచ్చిన పొదుపు మంత్రంతో ఖర్చు తగ్గించి డిజిటల్ స్క్రీన్ ల ద్వారా ప్రతి కార్యకర్తను కలిపిన ఈ మహానాడు మీటింగ్ మోడల్ మారినా, మహానాడు విధానం మారలేదు అనడానికి మహానాడు కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని వారు తెలియజేశారు. ఈ రెండు రోజుల మహానాడు కార్యక్రమంలో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నో తీర్మానాలను ప్రవేశపెట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి, ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణు, మనోహర్ చౌదరి,తిమ్మయ్య చౌదరి,ఎర్రగుడి వెంకటస్వామి,చంద్రశేఖర్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ ఎద్దులదొడ్డి శ్రీను,బర్మా వీరేష్, బాలన్న,నీలా మనోహర్,మిద్దె వెంకటేశ్వర్లు, మిద్దె రవి,మాజీ సర్పంచ్ ఓబులేష్,సంఘాల కృష్ణ,హోటల్ మల్లి,మాజీ సర్పంచ్ మసాలా శీను,చెన్నంపల్లి మా భాష,రాము నాయక్, బొందిమడుగుల ప్రతాప్,తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్య ప్రకాష్, కడమకుంట్ల ఆదినారాయణ,మోహన్, సోమశేఖర్ గౌడ్,సుంకప్ప,ఈశ్వరయ్య తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,క్లస్టర్ ఇన్చార్జులు,బూత్ ఇంచార్జి లు,పెద్ద ఎత్తున మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముంపు ప్రాతం నుండి కలప రవాణా

అటవీ అధికారుల కళ్ళు కప్పి సుమారు 1000 వెదురు కర్రల నరికివేత ముంపు గ్రామలలో చీపురు పుల్ల సైతం ముట్టుకోకూడదనే నిబంధనలు వున్నా ఉల్లంఘన

దేవీపట్నం మండలం .ఉదయం న్యూస్

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు రేంజ్ పరిధి అంగుళూరు బీట్ లో నిన్న ఒక్కరోజే 25 మంది కూలీలతో సుమారు 1000 వెదురు కర్రలు అయితే సంబంధిత ఫారెస్ట్ బీట్ అధికారి హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే అటవీ శాఖ పై అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇంత జరుగుతున్న రంపచోడవరం డివిజనల్ ఫారెస్ట్ అధికారి గాని సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి గాని సంఘటన స్థలంలోకి వెళ్లి పర్యవేక్షించక పోకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తోంది. ముంపు గ్రామాలలో కనీసం చీపురుపుల్ల సైతం ముట్టుకోకూడదని నిబంధనలు ఉన్న అక్రమార్కులు మాత్రం అంగుళూరు బీటు వదలడం లేదు.అయితే ఇదే అంగులూరు బీట్ పై పైనే ఎక్కువ ఆరోపణలు వస్తున్నాయి. లిఇది ఇలా ఉండగా అక్రమార్కుడు మాత్రం 5000 సీఫీజ్ కట్టేసి సరుకు పట్టుకు వెళ్ళిపో అన్నారు ఫారెస్ట్ అధికారులు అని చెప్పడం గమనార్హం. అంటే దొరికితే దొంగ.. దొరకకపోతే దొర అన్న చందాన ఫారెస్ట్ అధికారుల తీరు నడుస్తోంది. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఈ కలప వ్యాపారస్తులపై తక్షణ చర్యలు తీసుకోవాలని పరువురు కోరుతున్నారు.

కార్యకర్తల సంబరాలతో రెండవ రోజు మహానాడు కార్యక్రమానికి హాజరైన మహాదేవపురం టిడిపి నాయకులు

ఉదయం న్యూస్ శిరివెళ్ల

కార్యకర్తలకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు సిరివెళ్ల మండలంలో కార్యకర్తల ఉత్సవంతో వైభవంగా జరుగుతున్న మహానాడు కార్యక్రమం కార్యకర్తలతో పసుపు పండుగల మారిందని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు అలాగే మహాదేవపురం టిడిపి ఇంచార్జ్ మహేష్ గారు శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర గారు తెలిపారు.లి

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు సిరివెళ్ల మండల కేంద్రంలో మినీ మహానాడు కార్యక్రమం భారీగా విజయవంతం చేసినందుకు టిడిపికార్యకర్తలకు భూమా అభిమానులకు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,అలాగే మహాదేవపురం టిడిపి ఇంచార్జ్ మహేష్, శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర, గారు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముందుగా అన్న నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని వారు తెలుపుతూ, మహానాడు కార్యక్రమాన్ని రెండు రోజులపాటు స్థానిక సిరివెళ్ల పట్టణంలోని టిడిపి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమం సరికొత్త డిజిటల్ రికార్డు సృష్టించాయి. సాంకేతికతను అద్భుతంగా వాడుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా1875 క్లస్టర్ల నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన వచ్చిందని ఆయన తెలుపుతూ రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపురం టిడిపి నాయకులు, పగడాల గురుబ్రహ్మం, వేల్పుల పోలరాజు,అంగడి శ్రీను, మధు, చిన్న, కోటిలింగం, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో భీమఠం నేతలు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

మైదుకూరు నందలి శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన వర్చువల్ మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ తో బ్రహ్మంగారి మఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి,తెదేపా మండల ఉపాధ్యక్షుడు మరియు మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం నరసింహ గౌడ్,మాజీ సహకార సంఘ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి మరియు మండల తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచాలి

40 రోజులు గో టు విలేజ్ కార్యక్రమం

గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ విస్తృత పర్యటనలు

నరసరావుపేట, ఉదయం న్యూస్, మే 28 :

నరసరావుపేట నియోజకవర్గ కేంద్రం లోని ఇస్సపాలెం గ్రామంలో మాదిగ విద్యార్థులు మాదిగ పెద్దలు తో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1)మాదిగల్లో అక్షరాస్యతను పెంచడం కోసం 40 డేస్ గో టు విలేజీ ప్రోగ్రాం అని, 2) ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకొని విద్యా ఉద్యోగాల్లో ముందుకు రావాలి అని, 3) జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవాన్ని మాదిగ జాతి పండుగగా జరుపుకోవాలి అని అన్నారు. మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షు దాసరి నాగయ్య మాదిగ మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గంలో డ్రాప్ అవుట్స్ ని తగ్గించి, విద్యా అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా మార్గనిర్దేశం చేసి అక్షరాస్యతను పెంపొందించడం కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జులై 5 వరకు 40 రోజుల పాటు గో టు విలేజ్ ప్రోగ్రాం చేపట్టినట్లు దాసరి నాగయ్య మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వాళ్ళ ఆధ్వర్యంలో కుమ్మరి కుంట లింగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఆలూరి లక్ష్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు, రామచంద్రపు పెద్ద యాకోబు మాదిగ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు దాసరి నాగయ్య మాదిగ, చిరుగూరి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి వీళ్ళిద్దరూ మాట్లాడుతూ, " ఇంకా వెనుకబడిన కులంగా మాదిగలు ఉన్నారని అన్నారు. అందువల్ల మాదిగలకు విద్యా యొక్క ప్రాముఖ్యతను వివరించి అక్షరాస్యతను పెంపొందించడం కోసం మంద కృష్ణ మాదిగ నిర్ణయం తీసుకొని ప్రతి గ్రామాల్లో చైతన్య సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో బాగానే గో టు విలేజ్ ప్రోగ్రాం చేపట్టినట్లు తెలిపారు. ప్రసుత్తం ఆంధ్రప్రదేశ్లోఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతున్నందున 6% రిజర్వేషన్ సదుపాయాలు మాదిగలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులూ, కుటుంబ సమస్యలు మొదలగు ఇబ్బందుల వల్ల మాదిగలు చదువులకు దూరం కావద్దు అని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న మాదిగలు అభివృద్ధిలోకి రావాలంటే చదువు ఒక్కటే మార్గమని అన్నారు. ఉన్నత చదువుల కోసం అందుబాటులో ఉన్న అన్ని రకాల మార్గాలను ఉపయోగించుకుందాం అని అన్నారు. 30 ఏళ్లు పోరాటం చేసి సాధించిన వర్గీకరణ ఫలాలను అందుకొని ఉన్నత విద్యారంగంలో, ప్రభుత్వ ఉద్యోగాల్లో మాదిగ జాతి రాణించాలని పిలుపునిచ్చారు. ఇస్సపాలెం గ్రామ సమావేశంలో పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ కూచిపూడి రమేష్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నూతన జెండా గద్దెలని నిర్మాణం చేసుకోవాలని కోరారు. జులై 7 న మాదిగ జాతి పండుగగా ఎమ్మార్పీఎస్ జెండా పండుగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపు పెద్ద యాకోబు మాదిగ, దంతం ఏసు మాదిగ, రామచంద్రపు రాంబాబు మాదిగ, పొంగులూరి మరియదాసు మాదిగ, చల్లగుల్ల చిన్నారయ్య మాదిగ,కాల్వ నరసయ్య మాదిగ, రామచంద్రపు నాగేశ్వరరావు మాదిగ, దుర్గి నటపల్లి కళ్యాణ్ మాదిగ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు మాది గ వారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమాన్ని చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో మాదిగ విద్యార్థులు అందరిని కలిసి ప్రతి ఒక్కరు చదువుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఎస్ సి వర్గీకరణ అనేది జరిగింది కాబట్టి ప్రతి మాదిగ బిడ్డకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందువలన ప్రతి మాదిగ బిడ్డ బడికి వెళ్లాలని అన్న పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వర్గీకరణ పలాల వలన మాదిగ జాతి ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ మాదిగ, చాగలమర్రి మండలం ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు పిచ్చోళ్ళ మేఘ ప్రతాప్, చాగలమర్రి మండలం ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు దండు హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్

మే 28 : తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అధికార యంత్రాంగం భరోసా ఇస్తుంది. అకాల వర్షాలకు తడిసిన వెంటనే ధాన్యం రైస్ మిల్లుకు తరలించి రైతాంగానికి భరోసా ఇచ్చింది. జిల్లాలో అకాల వర్షం కురిసి ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనతో ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రానికి చేరుకొని దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని వెంటనే నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ కు తరలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి భరోసా కల్పించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేస్తున్నామని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

బీసీ వర్గాల సమస్యలపై శ్రీమతి బుట్టా రేణుక స్పష్టమైన స్పందన

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు బీసీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని శ్రీమతి బుట్టా రేణుక తీవ్రంగా విమర్శించారు.

ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలమవుతున్నారని ఆమె అన్నారు. బీసీలను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం తప్ప, వారి నిజమైన సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని స్పష్టం చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా సముచిత గౌరవం లభించిందని, సంక్షేమ పథకాలు నేరుగా బీసీల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని బుట్టా రేణుక గుర్తు చేశారు.అలాంటి బీసీ అనుకూల పాలనపై విమర్శలు చేయడం చంద్రబాబు నాయుడు ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆమె వ్యాఖ్యానించారు.బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీస్తామని బుట్టా రేణుక హెచ్చరించారు.

మోడీ 12 ఏళ్ల సుపరిపాలన సంబురాలు

కర్నూలు జిల్లాలో అసెంబ్లీ ఇన్చార్జులుగా యువ నేతలకు కీలక బాధ్యతలు.
పత్తికొండ,ఆలూరు అసెంబ్లీల ఇన్చార్జిగా తుగ్గలి నవీన్ రెడ్డి.

తుగ్గలి:ఉదయం న్యూస్:

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల ప్రజా సంక్షేమ,అభివృద్ధి పాలన పూర్తి సందర్భంగా జూన్ నెలలో నిర్వహించనున్న భారీ కార్యక్రమాలకు గురువారం రోజున అసెంబ్లీ వారీగా ఇన్చార్జులను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడుతున్న యువ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి కు పత్తికొండ మరియు ఆలూరు అసెంబ్లీల బాధ్యతలు అప్పగించారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి విస్తరింపజేస్తున్న నవీన్ రెడ్డి నియామకం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తుగ్గలి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రధాని మోడీ గారి సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని ఆయన తెలిపారు.అసెంబ్లీ ఇన్చార్జుల వివరాలు కర్నూలు మరియు పాణ్యం అసెంబ్లీల ఇన్చార్జిగా నాగేశ్వరరావు, కోడుమూరు మరియు ఎమ్మిగనూరు అసెంబ్లీల ఇన్చార్జిగా సుజాత,ఆదోని మరియు మంత్రాలయం అసెంబ్లీల ఇన్చార్జిగా రమేష్ యాదవ్,పత్తికొండ మరియు ఆలూరు అసెంబ్లీల ఇన్చార్జిగా తుగ్గలి నవీన్ రెడ్డి లను నియమిస్తూ బిజెపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయని నవీన్ రెడ్డి తెలియజేశారు.జూన్ నెల మొత్తం పార్టీ శ్రేణులు,యువతతో కలిసి మండల,గ్రామ స్థాయిల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నాకు ఈ అవకాశం కల్పించిన బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.బిజెపి పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి పత్తికొండ,ఆలూరు అసెంబ్లీల ఇన్చార్జిగా నియమించినందుకు శక్తి వంచన లేకుండా తనవంతు కృషిచేసి పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని పత్తికొండ,ఆలూరు అసెంబ్లీల ఇన్చార్జ్ తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.

ఆళ్లగడ్డ లో రెండవ రోజు మహానాడు కార్యక్రమం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ తాలూకాలో రెండవ రోజు మహానాడు కార్యక్రమంలో భాగంగా 10 చోట్ల జరుగుతున్నటువంటి మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పాల్గొన్నారు.ఆళ్లగడ్డ తాలూకా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భూమా కుటుంబ అభిమానుల మధ్యలో మహానాడు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఆళ్లగడ్డ తాలూకా అంతా మహిళలు ఎంత ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సీఎం చంద్రబాబు నాయుడు ఇస్తున్న సంక్షేమ పథకాల అన్ని ప్రజలందరికీ చాలా ఉపయోగంగా ఉన్నాయని, ప్రజలు పేర్కొన్నారు.



ఉదయం ప్రతినిధి శ్రీశైలం. సి. శ్రీ.హరకుమార్, నంద్యాల వారు ఈ రోజు (28.05.2026) అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,01,116 /-లను అందజేశారు.. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

ఓటు చైతన్యం చేస్తూ రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి.

ఉదయం న్యూస్ వనపర్తి.

నాగర్ కర్నూల్ జిల్లాలో బిజినపల్లి మండలం వట్టెం గ్రామంలో అబ్బ కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ ఉపాధ్యక్షుడిగా అబ్బ కరుణాకర్ ను , జిల్లా జనరల్ సెక్రెటరీ మహిళా విభాగం అబ్బ శిరీషను, బిజినపల్లి మండలం అధ్యక్షులు సంద,రమేష్ ముదిరాజ్ ను వీరిని కండువాలతో ఆహ్వానించి నియామక పత్రాలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా రావాల్సిన మన బీసీల జనాభా శాత ఫలాలు అందకుండా కొన్ని సామాజిక వర్గాల కు చెందినవారు మాత్రమే రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా కానీ, ఉద్యోగాలలో ఇలా ఏ రంగాలలో చూసుకున్న కలిసికట్టుగా మనము లేకపోవడం వలన వాటిని సాధించుకోలేకపోతున్నాము అన్నారు. అందులో భాగంగానే కమిటీలు విస్తృతంగా వేసి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా పోరాటాలు చేయాలని, అదేవిధంగా ఓటు చైతన్యం చేస్తూ రాజ్యాధికారం సాధించుకునే దిశవైపు పని చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు.

ఈ సమావేశంలో బిసి పొలిటికల్ జేఏసీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య సితారాల మాట్లాడుతూ మహిళలకు జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ, విద్య ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా మరింత బలంగా తీర్చిదిద్దుతూ అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే దిశగా బిసి పొలిటికల్ జేఏసీ గట్టిగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుక, అబ్బా కరుణాకర్ ముదిరాజ్, అబ్బా శిరీష కరుణాకర్, కుమ్మరి శ్రీశైలం, చాకలి వెంకటయ్య, లవ, రమేష్, రామచంద్రయ్య, మల్లేష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

బక్రీద్ పండగ సందర్భంగా ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, మతపెద్ద పాత మసీదు జామియా మర్కస్ మసీద్ ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ గారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని మసీదుల నుండి ముస్లిం సోదరులు సామూహికంగా అల్లాహ్ అక్బర్ అల్లాహు అక్బర్ అంటూ తక్బీర్ చదువుతూ సంత మార్కెట్ మీదుగా పాత బస్టాండ్ మీదుగా కడప రోడ్డు వైపు ఉన్న లింగం దిన్నె రోడ్డు వైపున ఉన్న ఆళ్లగడ్డ ఈద్గా లో పెద్ద సామూహికంగా బక్రీద్ పండగ ప్రత్యేక నమాజు జమాత్ తో ప్రార్థన చేయడం జరిగింది నమాజ్ తర్వాత కొత్త మసీదు గౌసియా మసీదు ఇమామ్ హాజీ సనావుల్లా పండగ కుద్బ చదవడం జరిగింది నమాజు తర్వాత ప్రపంచ శాంతి కోసం అల్లాతో దువా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మత పెద్ద మహమ్మద్ జఫర్ సాదిక్ గారు బక్రీద్ పండగ సందేశాన్నిస్తూ బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అల్లాహ్ మానవునికి భూమి మీద కేవలం పరీక్ష కొరకు మాత్రమే పుట్టించాడు సర్వం ప్రతిదీ అల్లాయే మనకు సమకూర్చాడు ముఖ్యంగా ప్రాణాలు, ధనము, ప్రేమ ఈ మూడింటిని అల్లాహ్ కు అర్పించాలి ఇబ్రహీం ప్రవక్త వారిని అల్లా పరీక్షించినప్పుడు మూడింటిని అల్లాహ్ పేరు మీద త్యజించి అల్లాహ్ కు ప్రియుడయ్యాడు అందుకే ఇబ్రహీం ప్రవక్త బిరుదు ఖలీల్ అనగా అల్లాకు సన్నిహితుడుగా పిలువబడ్డాడు మనం ఆ ఇబ్రహీం ప్రవక్త గారి త్యాగాలను మననం చేసుకొని మనం అందరం ఆచరణ దిశగా నడవాలని సంకల్పం చేయాలని సందేశాన్ని ఇచ్చారు అందరూ స్వార్థం వీడి త్యాగంతో ప్రేమతో సోదర భావంతో జీవిస్తూ సమాజ హితం కోసం పాటుపడుతూ దైవ మార్గంలో సన్మార్గంలో పయనించాలని తెలిపారు ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ బాషా, కోశాధికారి ఫ్రూట్స్ మండి షర్ఫుద్దీన్, మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష, హాజీ జమాల్ వలి, మహబూబ్ బాషా చాక్లెట్ భాష, హకీం పాల్గొన్నారు ముస్లిమ్స్ సోదరులందరూ ఒకరికి ఒకరు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

దేవాలయ మాన్యం భూములకు కౌలు వేలం పాటలు.

ఉదయం నూయస్రుద్రవరం.

మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలకు సంబంధించిన మాన్యం భూములకు గోస్పాడు గ్రూపు దేవాలయాల ఈవో వీరయ్య కౌలు వేలాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు ఆలయాలకు సంబంధించిన 50 ఎకరాలకు పైగా మాన్యం భూములకు కౌలు వేల నిర్వహించగా రూ 4 లక్షల 90 వేల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. గత ఏడాది వేలం పాటలు నిర్వహించగా రూ 5 లక్షల 65 వేల రూపాయలు రాగా ఈ ఏడాది 75 వేల రూపాయలు ఆదాయం తగ్గిందన్నారు. ఈ వేలం పాటల్లో వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని ఈవో తెలిపారు. అలాగే ఆలయం స్లాబు గోపురం ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపట్టేందుకు దేవదాయ శాఖకు నివేదికలు పంపించడం జరిగిందని, సిజెఎఫ్ కింద రూ 14 లక్షల రూపాయలు

ఆలయం తరపున చెల్లిస్తే ప్రభుత్వము రూ56 లక్షల నిధులు మంజూరు మంజూరు చేస్తుందని మొత్తం రూ 70 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టేందుకు త్వరలోనే టెండర్లు నిర్వహించడం జరుగుతుందని టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ 3 నెలల్లో నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈ వేలం పాటలో కోవెలకుంట్ల 2 ఈవో బాల చెంచన్న సిబ్బంది గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు జంగాపుల్లారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో ఘనంగా డిజిటల్ మహానాడు 2026 వేడుకలు- పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

ఉదయం న్యూస్ చాగలమర్రి

సల్లా నాగరాజు ఆధ్వర్యములో మహానాడు నిర్వహించిన టీడీపీ అభిమానులు చాగలమర్రి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు మహానాడు డిజిటల్ కార్యక్రమాన్ని సల్లా నాగరాజు ఆధ్వర్యములో మహనాడు నిర్వహించి పెద్ద ఎత్తున చాగలమర్రి మండల కేంద్రంలో చక్రపాణి థియేటర్ లో గురువారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిలో మహిళల ఎంతో ఉచ్చంహగా పాల్గొన్నారు పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు హాజరయ్యారు. సల్లా నాగరాజు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరావతిలో జరుగుతున్న డిజిటల్ మహానాడును స్థానికంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ తో పాటు ఇతర ముఖ్య నేతల ప్రసంగాలను పార్టీ శ్రేణులు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ భాష , టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , చాగలమర్రి టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్ , శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ఆలయ ఛైర్మన్ వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , బిసి సంఘం నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్ , దూదేకుల సంఘం అధ్యక్షుడు టైలర్ భాష , ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు కశినేని ఓబులేసు , మైనార్టీ నాయకులు సయ్యద్ బషీర్ , కలాం బీడి అధినేత బషీర్ , నగళ్లపాడు దస్తగిరి, బోగిరి గాంధి , ఇటికల చంద్రమోహన్ , సురేంద్ర , మండల నాయకులు,గ్రామ కమిటీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకుని వచ్చిన మహోన్నంతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు కొత్త గొల్ల శంకర్.

ఉదయం న్యూస్ వనపర్తి.

వనపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారకరామ రావు హనుమాన్ టెక్డి నందు విగ్రహానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు ఙఘనంగా నిర్వహించడం జరిగింది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి రాములు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిరస్మరణీయ ప్రతీక...వెండితెరపై దేవతా రూపాల్లో వెలిగిన మహానటుడు... ప్రజాహృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన మహానాయకుడు... పాత్ర ఏదైనా ప్రాణం పోసిన నటసార్వభౌముడు...ప్రజాసేవనే పరమార్థంగా భావించిన విశిష్ట నాయకుడు...తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తిత్వం...స్వర్గీయ నందమూరి తారక రామారావు

103 వ జయంతి సందర్భంగా, ఆ మహానుభావునికి మా వినమ్ర నివాళులు. ఇట్టి కార్యక్రమంలో నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘ నాయకులు పట్టణ అధ్యక్షులు కాగితాల లక్ష్మయ్య ఆవుల శ్రీను కొత్త గొల్ల శంకర్ డి బాలరాజ్ పి చంద్రశేఖర్ మేదరి బాలయ్య అప్పాయి పల్లి బాలయ్య శేఖర్ నక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారానికి ఈవోలు తప్పనిసరిగా హాజరు కావాలి

ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌లో పాల్గొనని అధికారులపై చర్యలు తప్పవు : జిల్లా దేవాదాయ శాఖ అధికారి పాండురంగ రెడ్డి

నంద్యాల జిల్లా : జిల్లాలోని అన్ని మండలాల ఇన్‌చార్జి ఈవోలు ప్రతి సోమవారం ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించే పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారి డి. పాండురంగ రెడ్డి ఆదేశించారు. ఈ విషయంలో ఎటువంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. గైర్హాజరైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు.

పీజీఆర్ఎస్‌కు ఈవోలు హాజరవడం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. దేవాదాయ శాఖపై ప్రజల్లో మరింత సానుకూల స్పందన ఏర్పడేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రతి ఈవో ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని స్పందించాలని పాండురంగ రెడ్డి కోరారు.

తమిళ రాజకీయాల్లో విజయ్ ఎత్తులు !

తమిళనాడు రాజకీయాలు రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. మద్దతుల ఇచ్చిన అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి చెంతకు చేరారు. మేమంతా మీ వెంటే అని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం మనలేదని డిఎంకె నేత స్టాలిన్ ఇప్పటికే శాపనార్థాలు పెట్టారు. ఈ స్థితిలో కాంగ్రెస, లెఫ్, ముస్లిం పార్టీల మద్దతు బొటాబొటిగా ఉంది. దీంతో మరో ఐదేళ్లపాటు లాక్కురావడం అంత సులభం కాదు. ఎందుకంటే ఐదారు సీట్ల మద్దతుతో వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం సిఎం విజయ్‌కు తలనొప్పిగా పరిణమించవచ్చు. ఈ క్రమంలో సొంతగా బలం కోసం టివికె అధినేత, సిఎం కొత్త ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టడంతో పాటు తమిళనాట పాతుకు పోయేందుకు రాజకీయంగా ఎత్తులు వేస్తున్నట్లు పరిస్థితులు తెలియచేస్తున్నాయి. చిల్లర పార్టీలతో కలిసి నడిచేకంటే సొంతగా బలం సమకూర్చుకోవడం ఉత్తమమని ఆయన భావనలో ఉన్నారు. అందుకే ఇటీవల అన్నాడిఎంకెకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి విజయ్ పంచన చేరారు. వారు ఉప ఎన్నికల్లో టివికె పార్టీ పక్షాన గెలిస్తే సొంతబలం పెరగవచ్చు. ఇలా సొంత బలం కోసం అవసరమైన ఇతర పార్టీల్లోని ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలన్న ఎత్తుగడలో సిఎం విజయ ఉన్నట్లు సమాచారం. ఓవైపు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అభిమానం పెంచుకోవడంతో పాటు, పార్టీ బలాన్ని పెంచుకునేలా టివికె చీఫ్ ఎత్తుడగులు సాగుతున్నాయి. అధికారంలో ఉంది మన ప్రభుత్వమే అని డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ పార్టీ కార్యకర్తలతో అన్నట్లు విస్తృత ప్రచారంలో ఉంది. మరో సందర్భంలో విజయ్ ప్రభుత్వం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని ఆయనే వెల్లడించారు. ఈ మాటల్ని అనుసరించి.. టీవీకే ప్రభుత్వాన్ని తాను నియంత్రించేస్థాయిలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది టీవీకేకు మింగుడు పడటంలేదు. మరోవైపు అన్నాడీఎంకే చీలికల కారణంగా మద్దతుగా నిలిచిన 25 మందిలో కొందరు మంత్రి పదవుల్ని ఆశించినట్లు ప్రచారంలో ఉంది. మంత్రివర్గ విస్తరణలో వారికెలాంటి స్థానం లేకపోవడం, కాంగ్రెస్ లో ఇద్దరికి దక్కడంతో పాటు డీఎంకే కూటమిలోని ఐయూఎంఎల్, వీసీకేకు చెరొక మంత్రిపదవి ఇవ్వడంతో అన్నాడీఎంకే చీలిక శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తేలింది. డీఎంకే అధిపత్యం తగ్గించే వ్యూహంలో.. అన్నాడీఎంకే చీలిక ఎమ్మెల్యేలు తమవైపు ఉండటాన్ని లాభంగా మలచుకోవాలని టీవీకే చూస్తోంది. తమ పార్టీలోకి రావాలంటే రాజీనామాలు చేయాలనే షరతు విధించినట్లు విశ్వసనీయంగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే నలుగురు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. రాజీనామాలు చేసేందుకు మరికొందరు అన్నాడీఎంకే చీలికవర్గం ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టీవీకేకు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఆ పార్టీకి మద్దతిచ్చే పక్రియలో రెండు ప్రధాన కూటములు ఎవరి ఆట వారు ఆడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు విజయ్ కొత్త ఆట మొదలుపెట్టారు. పలువురు ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి విజిల్ గుర్తుపై బరిలోకి పంపి.. వారిని గెలిపించి.. ఇతర పార్టీల మద్దతు లేని సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన బల ప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూహ్య మద్దతు కూడగట్టుకుంది. ఏకంగా 144 ఎమ్మెల్యేల బలాన్ని అందుకుంది. ఈ సంఖ్యలోనే అనేక వ్యూహాలు కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీవీకేపై ఆధిపత్యం కోసం ఇటు డీఎంకే కూటమి, అటు అన్నాడీఎంకే ఓ వర్గం అంతర్గత వ్యూహాల్ని రచించినట్లు తెలుస్తోందంటున్నారు. అంతర్గత నిర్ణయాల కారణంగా తమ కూటమిలోని వీసీకే, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన 8 సీట్లను టీవీకే మద్దతుగా ఇచ్చారు. మరోవైపు టీవీకేతో జట్టుకట్టిన కాంగ్రెస్‌కు 5 సీట్లు, ఏఎంఎంకే నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా మద్దతిచ్చిన కామరాజ్ ఓటు కలిపి.. టీవీకేకు 119 సీట్ల వచ్చింది. కోర్టు ఆంక్షలతో తిరపత్తూర్ ఎమ్మెల్యే ఓటింగ్‌కు పాల్గొనలేదు, తిరుచ్చి తూర్పుస్థానం ఖాళీగా ఉండటం, స్పీకర్ ఓటు లెక్కలోకి లేకపోవడంతో టీవీకే బలం 105గా ఉంది. ఇతరుల మద్దతుతో ఓటింగ్‌కు ముందే మ్యాజిక్ ఫిగర్ దాటినట్లు అంచనాలు వచ్చాయి. ఇక అసెంబ్లీలో ఓటింగ్ జరుగుతున్న క్రమంలో అన్నాడీఎంకే చీలికవర్గం నుంచి అనూహ్యంగా మరో 25 ఓట్లు దక్కాయి. దీంతో బలం 144కు చేరింది. రెండు కూటముల నుంచి టీవీకేకు బలం అందడంతో వచ్చే 6నెలలదాకా ప్రభుత్వం కూలడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిన్లటైంది. మద్దతు పార్టీల సంగతి అటుంచితే.. ఇప్పటికిప్పుడు టీవీకే నెమ్మదిగా బలపడుతోంది. సొంతంగా 107 స్థానాలు దగ్గరున్నాయి. 5 కాంగ్రెస్, ఒక స్వతంత్రతో పాటు ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే.. 118 స్థానాల బలమొస్తుంది. అన్నాడీఎంకే చీలిక వర్గంలోని మరికొందరు రాజీనామాలకు సిద్ధపడి టీవీకే గుర్తుపై పోటీ చేసే అవకాశమొస్తే మ్యాజిక్ ఫిగర్ 118ని దాటి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల్లో చర్చ సాగుతోంది. తిరుచ్చి ఈస్ట్‌లో విజయ్‌కు 91,381 ఓట్లు వచ్చాయి. ఈయన డీఎంకేపై 27,416 ఓట్లతో గెలిచారు. ఇక్కడ అన్నాడీఎంకే చీలికవర్గ బలం తోడైతే అవలీలగా లక్ష ఓట్లు దాటొచ్చనేది అంచనా. రాజీనామాలు చేసిన స్థానాల్లో.. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం(ఎస్సీ), తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం కలుపుకుని ఇప్పుడు తొలి 3 స్థానాల పార్టీలు టీవీకేవైపు ఉండటంతో ఇక్కడ లక్షన్నర ఓట్లకు తగ్గని బలముంది. 4 రాజీనామా స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థి గెలిచే అవకాశాలు సమృద్ధిగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా మరిన్ని స్థానాలు విజయ్‌కి తోడై అవలీలగా, ఒంటరిగా టీవీకే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా డీఎంకే ప్రభావాన్ని లేకుండా చేయడంతో పాటు స్వేచ్ఛగా పాలన అందించే దిశగా అడుగులు వేసే అవకాశాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ సమీకరణాలతో విజయ్ రాష్ట్రంలో మరింత బలపడాలని చూస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

ఉదయం న్యూస్ చాగలమర్రి

చాగలమర్రి మండలంలో బక్రీద్ పండుగను ముస్లీం లు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజులో పాల్గొని పరస్పరం ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ఈ సందర్భంగా పండుగ విశేషాల గురించి ప్రభుత్వ ఖాజీ యూనస్ వివరించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నష్టాల్లో ముగిసిన సూచీలు..

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. బ్యాంక్, ఫైనాన్షియల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో సూచీలు నష్టపోయాయి. ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందంపై అనిశ్చితి కొనసాగుతున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 141 పాయింట్ల నష్టంతో 75,867.80 వద్ద ముగియగా.. నిఫ్టీ 6.55 పాయింట్ల నష్టంతో 23,907.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.69గా ఉంది. సెన్సెక్స్ 75,939.86 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,009.70) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 75,748.21- 76,224.68 మధ్య చలించింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఎటర్నల్, ఎన్టీపీసీ, టాటా స్టీల్, ఇండిగో షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 96.25 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,484 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

క్వాలిఫయర్-2కు రాజస్థాన్

ఐపీఎల్-19 నుంచి నిష్క్రమించిన హైదరాబాద్

వైభవ్.. 29 బంతుల్లోనే 97

ముల్లాన్‌పూర్ : కష్టపడి ఐపీఎల్ ప్లేఆఫ్స్ చేరిన రాజస్థాన్ రాయల్స్.. అసలు పోరులో అదరగొట్టింది. బుధవారం జరిగిన ఎలిమినేటర్‌లో 47 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘనవిజయం సాధించింది. వైభవ్ సూర్యవంశీ (97; 29 బంతుల్లో 5x4, 12x6) రెచ్చిపోవడంతో మొదట రాజస్థాన్ 8 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (50; 21 బంతుల్లో 5x4, 3x6) కూడా సత్తా చాటాడు. భారీ లక్ష్య ఛేదనలో సన్‌రైజర్స్ చేతులెత్తేసింది. ఆర్చర్ (3/58), ఇతర బౌలర్ల ధాటికి 19.2 ఓవర్లలో 196 పరుగులకే ఆలౌటైంది. నితీశ్ కుమార్ రెడ్డి (38; 20 బంతుల్లో 3x4, 2x6) టాప్ స్కోరర్. ఇషాన్ కిషన్ (33; 11 బంతుల్లో 3x4, 3x6), సలీల్ అరోరా (35; 21 బంతుల్లో 2x4, 2x6) రాణించారు. రెండొందలకు చేరువగా వెళ్లినా, సన్‌రైజర్స్ ఓటమి కనిపించే దాని కన్నా పెద్దదే. ఆ జట్టు చివరి ఓవర్ వరకు ఆడినా.. పరాజయం చాలా ముందే ఖరారైంది. ఓటమితో సన్‌రైజర్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

తడబడిన సన్‌రైజర్స్:

లక్ష్యం చాలా పెద్దదే అయినా.. సన్‌రైజర్స్‌కు భీకర బ్యాటింగ్ లైనప్ ఉండడంతో ఆ జట్టు అవకాశాలు కొట్టిపారేయలేని స్థితి. ఈ నేపథ్యంలో బరిలోకి దిగిన హైదరాబాద్‌ను రెండో బంతికే ఆర్చర్ దెబ్బతీశాడు. విధ్వంసక వీరుడు అభిషేక్‌ను అతడు ఔట్ చేశాడు. అయితే ఇషాన్ కిషన్, హెడ్ (17) చెలరేగడంతో సన్‌రైజర్స్ మూడో ఓవర్లోనే 50 దాటింది. దీంతో ఆ జట్టు రేసులో ఉన్నట్లే కనిపించింది. కానీ జోరు మీదున్న ఇషాన్‌ను ఆర్చర్ ఔట్ చేయడంతో ఇన్నింగ్స్ గతి తప్పింది. హైదరాబాద్ వేగంగా ఓటమి వైపు సాగింది. స్మరణ్ (1)తో పాటు హిట్టర్లు హెడ్, క్లాసెన్ (18) పెవిలియన్‌కు క్యూ కట్టారు. అద్భుత ఫామ్‌లో ఉన్న ప్రమాదకర క్లాసెన్‌ను ఏడో ఓవర్లో యశ్‌రాజ్ పుంజా వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో సన్‌రైజర్స్ అవకాశాలు బాగా సన్నగిల్లాయి. క్లాసెన్ అయిదో వికెట్‌గా నిష్క్రమించేటప్పటికి ఆ జట్టు స్కోరు 81 పరుగులే. ఆ దశలో నితీశ్ కుమార్ రెడ్డి, సలీల్ అరోరా ధనాధన్ బ్యాటింగ్‌తో 24 బంతుల్లోనే 56 పరుగులు జోడించడంతో సన్‌రైజర్స్‌లో కాస్త ఆశలు రేగే ఉంటాయి. కానీ ఆ సమయంలో కూడా రాజస్థాన్ స్పష్టంగా పైచేయిలో ఉంది. 11వ ఓవర్లో జట్టు స్కోరు 137 వద్ద నితీశ్ ఔట్ కావడం, వెంటనే కమిన్స్ (1) కూడా వెనుదిరగడంతో సన్‌రైజర్స్‌లోని ఆ చిన్ని ఆశకు కూడా తెరపడ్డట్లయింది. సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరిగిపోయింది. కొన్ని బలమైన షాట్లు ఆడిన సలీల్ అరోరాను 15వ ఓవర్లో జడేజా ఔట్ చేయడంతో 163/8తో నిలిచింది సన్‌రైజర్స్. ఆ జట్టు ఓటమి లాంఛనమే అయింది. హైదరాబాద్ మిగతా ఆట కేవలం ఓటమి అంతరాన్ని తగ్గించుకోవడానికే.

మా ఊరి వాతావరణమే ఎల్లమ్మకు చేరువ చేసింది

బలగం వేణు దర్శకత్వం వహిస్తున్న ఎల్లమ్మలో హీరోగా దేవిశ్రీప్రసాద్ నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పార్ట్ మొదలయ్యింది. తాను కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాని చేయడానికి స్ఫూర్తినిచ్చిన విషయాల్ని ఓ వీడియోతో పంచుకున్నారు దేవిశ్రీప్రసాద్. సంగీత దర్శకుడిగా సుపరిచితమైన ఆయన కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాతో తెరకు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. వేణు ఎల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల దేవిశ్రీ ప్రసాద్ తన స్వగ్రామమైన వెదురుపాకని సందర్శించి, ఆ ఊరి జాతర వేడుకల్లో భాగమయ్యారు. అందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ 'మా నాన్న జన్మించిన ఊరు వెదురుపాక. ప్రకృతి, గ్రామీణ జీవన సౌందర్యం గురించి తెలుసుకోవాలని మా నాన్న చిన్నప్పుడు

మమ్మల్ని తరచూ చెన్నై నుంచి వెదురుపాక తీసుకొచ్చేవారు. మా మూలాలతో, మనుషులతో అనుబంధం కొనసాగాలని ఇక్కడే ఓ అందమైన ఇల్లు కూడా నిర్మించుకున్నాం. సంస్కృతి, జానపద కళలు, దైవత్వం ఎంత అందమైనవో



పెద్ద మూవీ జపాన్‌లో విడుదల లేనట్లే

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ద సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్ఆర్ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కాన్లటైంది.ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.

కమల్‌హాసన్‌ను కలిసిన భాగ్యశ్రీ భోర్సే

కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్‌హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. 'ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుందని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.

సమ్మర్ హాలిడేస్ టీజర్ విడుదల

ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'తో అందరికీ చేరువయ్యాడు నటుడు రోహన్. ఈ సమ్మర్‌లో మరోసారి నవ్వులు పంచేందుకు వచ్చేశాడు. రోహన్, అరుణ్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ నాయన్ తెరకెక్కిస్తున్నారు. జయసుధ, వాసుకీ ఆనంద్, రాజీవ్ కనకాల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం పంచుకుంది.

ట్రోలర్స్‌ను పెద్దగా పట్టించుకోను పెద్ది మూవీపై జగపతిబాబు

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్ర బృందం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌తో బిజీగా ఉండగా, ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్లలో రామ్ చరణ్ మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. కొన్ని సందర్భాల్లో పేర్లు మర్చిపోవడం, బెంగళూరు ఈవెంట్‌లో కొద్దిగా కన్నడలో మాట్లాడటం వంటి అంశాలపై కొందరు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో అప్పలసూరి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న జగపతి బాబు తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌పై జరుగుతున్న ట్రోలింగ్‌తో పాటు తనపై గతంలో వచ్చిన విమర్శలపైనా స్పందించారు. ట్రోలింగ్ చేసే వాళ్ల గురించి నేను పెద్దగా పట్టించుకోను. పనిలేని వాళ్లు ఎవ్వరినైనా కిందకి లాగాలనే ఉద్దేశంతో ఇలాంటి పనులు చేస్తుంటారు. చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు, ఎన్ని గాయాలు అయ్యాయి, ఎంత శ్రమించాడు అనే విషయాలను పక్కనపెట్టి చిన్న విషయాలను పట్టుకుని పెద్దదిగా చేస్తున్నారని అన్నారు. అలాగే ఒక పెద్ద సినిమా ప్రమోషన్స్ సమయంలో హీరోలపై ఎంత ఒత్తిడి ఉంటుందో కూడా ఆయన వివరించారు. ఒకవైపు డబ్బింగ్ పనులు, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్, సెన్సార్, థియేటర్ల వ్యవహారాలు.. ఇలా ఎన్నో బాధ్యతలు ఒకేసారి ఉంటాయి. ఆ ఒత్తిడిలో చిన్న చిన్న విషయాలు మర్చిపోవడం సహజం. నేను కూడా చాలా సందర్భాల్లో మర్చిపోతాను. అలాంటివాటిని పట్టుకుని ట్రోల్ చేయడం సరికాదు అని వ్యాఖ్యానించారు. ఇక తనపై గతంలో వచ్చిన ట్రోలింగ్‌పై కూడా ఆయన స్పందించారు. ఒక సీన్ కోసం నేను 70 లేదా 80 టేక్స్ తీసుకున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కానీ అందులో ఎలాంటి నిజం లేదు. ఎక్కువలో ఎక్కువ మూడు టేక్స్ తీసుకుని ఉంటాను. పూర్తిగా ఫేక్ సమాచారంతో ట్రోలింగ్ చేశారని స్పష్టం చేశారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.